### టీఎన్జీఓస్ యూనియన్ ఆధ్వర్యంలో

# హరితోత్సవం అదుర్స్





**ఖమ్మం బ్యూరో, అగస్టు 26, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ కే చంద్రశేఖర్ గారి కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఖమ్మం టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం టీ ఎన్ జీ ఓ భవన్ ఖమ్మం జిల్లా ప్రాంగణంలో హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, ప్రధాన కార్యదర్శి ఆర్ వీ ఎస్ సాగర్, యూనియన్ బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్ కే అఫ్జల్ హసన్, మాట్లాడుతూ... హరితహారం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక బృహత్వ కార్యక్రమాలలో ఒకటని అన్నారు. వాతావరణం లోని సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని వారు ఆకాంక్షించారు. ప్రతి వ్యక్తి మొక్క నాటడం ద్వారా వాతావరణంలోని కాలుష్యాన్ని నివారించి కాలాను గుణంగా సమతుల్యతను కాపాడవచ్చు అన్నారు. ఈ సందర్భంగా పలువురు టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు హరితహారం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

**ఘనంగా టీఎన్జీఓస్ కార్యదర్శి బర్త్ డే**

టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అర్ వీ ఎస్ సాగర్ బర్త్ డే వేడుకలు శనివారం టీ ఎన్ జీ ఓ భవన్ లో ఘనంగా జరిగాయి. టీఎన్జీఓస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్ తదితరులు కేక్ కట్ చేయించి, స్వీట్లు పంచారు. అనంతరం కెరటం మీడియా ఆధ్వర్యంలో వెలువడిన ఖమ్మం లెజెండ్స్ పుస్తకాన్ని టీఎన్జీఓస్ నాయకులు ఆఫ్జల్ హసన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు,హౌసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరుకొండ చంద్రశేఖర్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హకీమ్ ,టీ మేస అధ్యక్షులు రజబ్ అలీ ,జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సుంచు వీర నారాయణ,ఉపాధ్యక్షులు ఎండీ మజీద్, ట్రెజరర్ భాగం పవన్ కుమార్, టౌన్ అధ్యక్షులు నాగులు మీరా, కార్యదర్శి కట్ట నవీన్, వైస్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాసరావు, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్దా రామకృష్ణ, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాబాసు జ్యోతి,స్వప్న, ఏ జ్యోతి ,వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న,కల్లూరు యూనిట్ కార్యదర్శి. పాల్,రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షురాలు సాయి శిరణ్మయి, రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ల అధ్యక్షులు రుక్మారావు ,గులాం ఆఫ్జల్, కత్తుల రవి, చంద్రశేఖర్, కో ఆపరేటివ్ ఫోరమ్ అధ్యక్షులు శ్రీదేవి, ఎడ్యుకేషన్ ఫోరమ్ యూసఫ్అహ్మద్, నగేష్ హబీబ్, నగేష్, బంగారయ్య, లింగరాజు, అచ్యుత్, ఉపేందర్, ఎస్ వి.రాజు అశ్వినీ, విజయకుమారి, భవాని, ఉమా, స్వర్ణ లత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### కావ్య హాస్పిటల్స్‌లో

# ఆధునిక వైద్య సేవలు

◆ **కావ్య హాస్పిటల్లో అత్యాధునిక ఆర్టిఫీషియల్ ఇటెలిజేన్సి ఇన్ డయాబెటాలజి, ఎండోక్రైనలజి సేవలు ప్రారంభించిన ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పెరుగుతున్న సాంకేతిక రంగాన్ని అందిపుచ్చు కుంటూ... ఖమ్మం జిల్లా కేంద్రంలోని కావ్య హాస్పిటల్లో అత్యాధునిక పరికరాలతో సులభతరమైన వైద్య సేవలను క్షణాల్లో అందించేందుకు అత్యాధునిక పరికరాలతో రోగులకు వైద్యసేవలు అందిస్తూ... తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ వైద్యురాలిగా పలు ప్రశంసలు, అవార్డులు పొందిన ఏకైక మహిళా వైద్యురాలు..డాక్టర్ కావ్యాచంద్ యాలముడి అని, ఆమె వైద్యసేవలు భేష్ అంటూ.. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కొనియాడారు. వైద్యరంగ%శీ%లో ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉంటూనే మెరుగైన వైద్య సేవలను అందిస్తూ.. ఎండోక్రైనాలజి విభాగంలో మంచి పేరు తెచ్చుకున్నారని వారన్నారు.. ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి తన దైనందిత జీవనంలో వత్తిడిలోనూ కాకుండా తగిన ఆరోగ్య జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటిస్తే మేలని డాక్టర్ కావ్యా చంద్ యాలముడి అన్నారు.. ఆరోగ్య



పరంగా ఏమైనా సందేహాలు, మధుమేహం పట్ల జాగ్రత్తలు, వాటు ఆహార నియమాలు తదితర అంశాలపై తాను తన హాస్పిటల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమే తెలిపారు..లితొలుత పలు వైద్య పరికరాలను వారు ప్రారంభించారు. తొలి వైద్య పరీక్షను ఎంఎల్సి తాతా మధు స్వయంగా చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో కావ్యా హాస్పటల్ చైర్మెన్ రవీందర్ యాలముడి, ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు. జర్నలిస్ట్ జానిపాషా, ప్రసూన పారుపల్లి, రోజారాణి, రాధాకృష్ణ, పిట్టల శ్రీకాంత్, బీ వెంకటేశ్వర రావ్, రబ్బానీ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.